# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం **తెలంగాణ ప్రాంతీయం**

06 సెప్టెంబర్ 2024




## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ కె రమాదేవి ఎంపిక

### జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారిచే సన్మానం ప్రశంసా పత్రం

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చెందిన సూరారం కాలనీలోని నార్త్ సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోల రమాదేవి 2024 సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జిల్లా అధికారులు ఎంపిక చేశారు. విద్యాపరంగా విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు, జీవిత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన కోసం ఎలా సాధన చేయాలి, లక్ష్యాలు చేరుకోవాలి అనే అంశాలను క్షుణ్ణంగా వివరించి తీర్చిదిద్దేవారు. జీవిత లక్ష్యాలను చేరుకొనుటలో చేపట్టవలసిన నిర్ణయాలను ఎలా అమలుపరచాలని వివరంగా బోధిస్తూ, పాఠశాలను క్రమశిక్షణకు మారు పేరుగా తీర్చిదిద్దుతూ పాఠశాలలో బోధించే అధ్యాపక బృందాన్ని తోటి సోదర భావంతో ప్రోత్సహించడం ఆమె నైజం. లక్ష్యసాధనలో ఎన్నో వందల మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలలో నిలిపిన ఘనత కోలా రమాదేవి వెంకటేష్ ముదిరాజులకే దక్కింది. దశాబ్దాల కాలంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ నైపుణ్యమును ప్రదర్శించి అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనండి వాటి సహకారానికి ఇష్టంతో కూడిన శ్రమను జోడించి లక్ష్యాలు చేరుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన నార్త్ సిటీ హైస్కూల్ ప్రిన్సిపాల్ కోలా రమాదేవినీ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసి ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబర్ 5 సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా ఘనసత్కారం పొందడంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై జిల్లా అధికారులచే సన్మానించబడి ప్రశంసా పత్రం పొందిన నార్త్ సిటీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమాదేవిని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విద్యాభిమానులు ఆమె సేవలను కొనియాడుతున్నారు.

పాఠశాల చైర్మన్ సామాజిక సేవా కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్, పాఠశాల కరస్పాండెంట్ కోలా వెంకటేష్ ముదిరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ కోల రమాదేవికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి

### కలెక్టర్ గౌతం పోట్రు



**కాప్రా/ మేడ్చల్ సెప్టెంబర్ 5, నినాదం న్యూస్,**
ఉపాధ్యాయుల ప్రాముఖ్యత విద్యార్థులకే కాకుండా, అందరికి తెలియాలనే ఉద్దేశ్యంతోనే గురు పూజోత్సవాన్ని జరుపుకుంటారని, విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో వ్యవహారించాలని మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. గురువారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ గౌతం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి, డా.సర్వేపల్లిరాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి వారికి నచ్చిన ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా భావించి వారి భాష, ఆహార్యాన్ని, నడవడికను అనుసరిస్తూ ఉంటారని, అందుకే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శవంతంగా ఉండేలా వ్యవహారించాలని కలెక్టర్ అన్నారు. గురువు ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, మీరు ఇచ్చే ఫలితాలు ర్యాంకులతోనే మార్కులతోనో కాకుండా వారి జీవితాలను మౌల్డ్ చేసేలా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ ప్రధానమైనపాత్ర ఉంటుందన్నారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి జిల్లా కలెక్టర్‌కు, అదనపు కలెక్టరుకు జ్ఞాపికను అందజేసారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కే స్కూల్లో టీచర్స్ డే వేడుకలు

**భీమదేవరపల్లి, సెప్టెంబరు 5, (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ఆర్కె ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, బోధించడం ఎంత కష్టమో తెలుసుకున్నామని అన్నారు. మా కొరకు మా గురువులు పడుతున్న కష్టాల్లో రాము స్వయంగా అనుభవించామని అన్నారు. తర్వాత తమ ఆటపాటలతో, నృత్యాలతో ఆహుతులను అమితంగా అలరించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అంతకుముందు ఉపాధ్యాయ బృందానికి పాఠశాల కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని ఆనవాయితీ అని, ఆ మహనీయుని పేరు ఉండడం తమ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం అభిలాష్, కవిత, ఉమామహేశ్వరి, శృతి, అమూల్య, ఆస్మా, భీమేశ్వరి, జి. అశ్విని, ఎం. అశ్విని, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### వరద ముంపు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్5 నినాదం న్యూస్)**
అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్ తుర్కపల్లిలోని ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. హకీంపేట్ ఎర్పోర్ట్ నుండి దిగువ ప్రాంతాలైన మడికట్ల బస్తీ, శ్రీదామ్ ఎంక్లేవ్ ప్రాంతలలలోకి వరద నీరు భారీగా చేరడంతో ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు నిన్న రాత్రి నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మూసి ఉన్న హకీంపేట ఎయిర్పోర్ట్ 8వ నెంబర్ గేటు తెరిపించి లోపలికి వెళ్ళి ఎయిర్ ఫోర్స్ అధికారులు సుమంత్ , రమేష్‌లతో ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. సమస్య పరిష్కారం కోసం బల్దియా ఇంజనీర్లు ఎయిర్ ఫోర్స్ ఇంజనీర్లు సమన్వయంతో పని చేసే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు. ఎయిర్ ఫోర్స్ అధికారులను కోరారు,వీలైనంత త్వరలో ఎయిర్ ఫోర్స్ బల్దియా అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్చించి తగు చర్యలు తీసుకుంటానని స్థానిక ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అధికారులు ఈ.ఈ శ్రీకాంతీ, డి.ఈ.ప్రశాంతి, ఎ.ఈ. రవళి బి.ఆర్.ఎస్ నాయకులు అనిల్ కిషోర్, మేకల రాము యాదవ్, దోలి రమేష్, మల్లేష్‌గౌడ్, శోభన్ బాబు, గిరి, జావేద్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఆర్.కళావతి



**చేవెళ్ళ, సెప్టెంబర్ 05 (నినాదంన్యూస్):**
ప్రతీ విధ్యార్థి యొక్క భవిష్యత్తుకు జానమనే పునాది వేసి వారిని దేశానికి, సమాజానికి ఉపయోగపడే గొప్ప భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని చేవేళ్ళ ఎంపి కొండా విశ్వశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో రాధాక్రిష్ణ జయంతి సందర్భంగా గురుపూజాదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అవార్డులను ఆయనతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, జిల్లా విధ్యాశాఖ ఉన్నతాధికారులు అందించారు. ఈ సంధ్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ టీచర్లు తమ పిల్లల కంటే కూడా విధ్యార్థుల భవిష్యత్తు పట్ల చాలా శ్రద్ధ వహిస్తారని కొనియాడారు. ప్రతీ విధ్యార్థి రాధాక్రిష్ట వంటి గొప్ప ఉపాధ్యయుని లా తయారయ్యేలా ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఈ సందర్భంగా చంద్రాయన్ పల్లి, జోగిపేట్, కొకాపేట్ పాఠశాలలో తన సేవలను అందించి ప్రస్తుతం చేవేళ్ళ మండలం గుండాలలో పని చేస్తూ అవార్డును అందుకున్న ఆర్.కళావతి టీచర్ ను అభినందించారు. విద్యతో పాటు స్థానిక శంకర్ పల్లి సేవాఫౌండేషన్ సహకారంతో ఎంతో మంది పేద విధ్యార్థులకు ఆర్థికంగా సహాయం అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యయ సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు మరియు గుండాల హై స్కూల్ హెచ్ఎం వాణిశ్రీ, చైతన్య, రమాదేవి, శ్రీనివాస్ గౌడ్, శివానందం, శ్వేత, అభిలాష్ లు పాల్కొన్నారు. సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ లు పాల్గొన్నారు.



**రంగారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా టి. సుధాకర్** ఉత్తమ అవార్డును అందుకున్నారు. గత 27 సంవత్సరాల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చేవెళ్ల ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా విద్యా శాఖ అధికారి, బెస్ట్ టీచర్ అవార్డును ప్రధానం చేశారు.

## న్యూ ప్రజ్ఞాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**మునగాల,సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని మునగాల మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గురు వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్‌కి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు ఉప్పుల యాదగిరిరెడ్డి, ఎస్ ఆంజనేయులు, వి సృజన,వి. జ్యోతిలను పాఠశాల విద్యార్థి విద్యార్థులు, స్కూల్ కరస్పాండెంట్ కంచాని కృష్ణమూర్తి దంపతులు సన్మానించి మేమెంటోల అందజేశారు. విద్యార్థులు గురువుల గొప్పతనాన్ని తమ తమ ప్రసంగాల ద్వారా వివరించారు. అనంతరం కృష్ణమూర్తి మాట్లాడుతూ....ఉపాధ్యాయ దినోత్సవం సమాజంలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యావేత్తలను గౌరవించే రోజు అని,విద్యార్థులను ఉన్నత స్థాయిలో రూపొందించడంలో కీలకపాత్ర ఉపాధ్యాయులదేనని కొనియాడారు. ప్రతీ ఉపాధ్యాయుడూ డాక్టర్. సర్వేపల్లి రాధా కృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి అభ్యున్నతి వెనుక ఒక ఉపాధ్యాయుడు ఉంటారన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**అల్వాల్, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని లయన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ ఆధ్వర్యంలో అల్వాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ ఆల్వాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూలు ఉపాధ్యాయులను శాలువలతో సత్కరించి, బహుమతులు ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మేడ్చల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన జిహెచ్‌ఎం డిఆర్ జ్యోతి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆమెతోపాటు లక్ష్మమ్మ ,లక్ష్మణ్ ,వెంకటయ్య, రమాదేవి రామకృష్ణ, కామేశ్వరి, సంగీత ,మెహర్ వాణి, గోదావరి లను సత్కరించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ అల్వాల్ నుండి లయన్ జయంతి ,లయన్ సత్యనారాయణ లయన్ రవీంద్రన్, లయన్ అనిల్ రాజు, లయన్ కిష్టయ్య, సురేందర్ రెడ్డి ,యశోద, సునీత తివారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి నవరాత్రుల మాల దీక్ష

**మహేశ్వరం, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

భక్తులందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రుల ఉత్సవం సందర్భంగా దుర్గామాత అమ్మవారి ఆశీర్వాదంతో దిన దిన అభివృద్ధి చెందాలని సేవాలాల్ మహారాజ్ పూజారి జరుపుల రాజు నాయక్ అన్నారు. బుధవారం తేదీ 16.09.2024 సోమవారం ఉదయం, మనందరి బంజారా జాతి సేవాలాల్ మహారాజ్ ఏడుగురు అక్క చెల్లెల్ల నవరాత్రుల, మాల. దీక్ష. స్థలం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గ్రామపంచాయతీ మైసిగండి పరిధిలోని సేవాలాల్ మట్, వద్ద మాల వేసుకునే వారు ఎవరైనా ఉంటే ఈనెల 16న సోమవారం ఉదయం ఉదయం రాగలరు. అట్టి మాల 21 రోజులు వేసుకోగలరు.. మైసిగండి సేవాలాల్ మహారాజ్ పూజారి రాజు జరపుల కు నెంబర్ 9390874100 సంప్రదించగలరు. ఈ ప్రకటన చూసిన ప్రతి ఒక్కరు మరొక 9 మందికి తెలియజేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, కేతావత్ రెడ్యానాయక్, కార్ భారీ చిన్నవత్ రాము, రాందాస్ భగత్ (తుల్జా భవాని) జవహర్ లాల్, మోత్య నాయక్, మైసిగండి మైసమ్మ పూజారి భీచ్యా నాయక్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# నీట మునిగిన పంట పొలాలు

### ఆదుకోవాలని రైతుల వేడుకోలు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన కొత్తగట్టు ఆగయ్య తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి సాగు చేస్తూ జీవిస్తున్నాడు. కాగా ఇటీవల కురిసిన వర్షాలకు తన రెండు ఎకరాల వరి పొలం నీట మునిగి, ఇసుక, మట్టి చేరాయి. వర్షపు నీరు చేరడంతో పొలం అంతా పాడైందని బోరున విలపించాడు.సుమారు రూ.40 వేలు నష్టం వాటిల్లిందని వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. మరోవైపు పంట పొలాలు నీటిలో ఉండిపోవడంతో పంటలు చెడిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో నిలిచిన నీరును దిగువకు పంపించేందుకు రైతులు ప్రయత్నం చేస్తున్నారు.



# కల్వర్టులను పరిశీలించిన డి.ఈ శిరీష

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాడైన రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శిరీష తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ధ్వంసమైన రోడ్లను గురువారం పరిశీలించారు. మండలంలోని కొత్తపల్లి, గట్లనర్సింగాపూర్, బొల్లోనిపల్లి, వంగర, కొప్పూరు తదితర గ్రామాల్లోని కల్వర్టులను, రోడ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మండలంలోని బొల్లోనిపల్లి రహదారి పూర్తిగా ధ్వంసం కాగా, రహదారి తో పాటు కల్వర్టు నిర్మాణం కోసం రూ.43 లక్షలతో అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి



ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా భీమదేవరపల్లి ఎక్స్ రోడ్డు నుండి ముల్కనూర్ అంగడి బజార్ రోడ్డు నిర్మాణం కోసం రూ.4 లక్షల 50 వేలు, కొప్పూరు నుండి జగన్నాథ్ పూర్ రోడ్డు నిర్మాణానికి రూ.16 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ముల్కనూర్ నుండి నరహరి తండ, ముత్తారం నుండి బంజారా తండాకు తారు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని రహదారుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు.

## మట్టి విగ్రహాల పంపిణీ




**అల్వాల్, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):**

ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించి పరివారమును కాపాడాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారంజిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్‌లోని అల్వాల్ వార్డ్ ఆఫీసులో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. పర్యావరణమును కాపాడి మట్టి గణపతి నే పూజించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి సూపర్డెంట్ స్వామి, స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్, సురేందర్ రెడ్డి, యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, జావిద్ మున్సిపల్ సిబ్బంది వెంకటేష్, పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను పూజించాలి

**అల్వాల్, సెప్టెంబర్5 (నినాదం న్యూస్)**

మట్టి విగ్రహాలను పూజించి పరివారాన్ని రక్షించాలని లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షుడు బి నాగేశ్వరరావు అన్నారు. డివిజన్



కార్యాలయము నుండి మట్టి గణపతు లను శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ లోని ప్రతి ఇంటికి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి నాగేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, నారాయణ, వెంకటేష్ లు పాల్గొన్నారు మట్టి గణపతులు పెట్టీ పూజ చేయడము శ్రేష్టము, కాలుష్యాన్ని నివారించడం జరుగుతుందన్నారు.

## అక్రమ అరెస్టు సరికాదు

**కొడంగల్ సెప్టెంబర్ 5, నినాదం న్యూస్**



అక్రమ అరెస్టులు సరికావని నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నెహ్రూ నాయక్ అన్నారు. గురువారం బిఆర్ఎస్ సోషల్ మీడియాహెడ్ మాజీ డిజిటల్ డైరెక్టర్ కొణతం దిలీప్‌ను సైబర్ క్రైం పోలీసులు అక్రమ అరెస్టు చేశారని, ఇలాంటి దుస్సంఘటనలకు పాల్పడడం సరికాదని అన్నారు. ఎలాంటి కారణాలు చెప్పకుండా ఇంట్లో నుండి తీసుకెళ్ళిన సైబర్ క్రైం పోలీసులు వెంటనే కొణతం దిలీప్‌ను విడదల చేసి ఇంట్లో వదిలి పెట్టాలని ఆయన అన్నారు.

## గురుకులాలలో గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను తొలింగించవద్దు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్**

**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్ )**



గురుకులాల్లో పని చేసేటటువంటి గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలని .బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్ గురుకులాల సెక్రటరీలను, ప్రభుత్వాన్ని కోరారు, పాత వారిని తొలగించి కొత్తవారిని తీసుకోవడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఏండ్ల తరబడి అన్ని గురుకుల సొసైటీలలో పాతవారు బోధిస్తుంటే, మళ్లీ మళ్లీ కొత్త వారికి డెమోలు నిర్వహించి రిక్రూట్మెంట్ చేసుకునే వరకు కాలం వృధాగా విద్యార్థులు పాఠశాలలో ఎదురుచూపులే తప్ప ఇంకేం లేదని అవకా శం ఉన్నచోట పాతవారిని విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి గురుకులాల్లో ఇప్పటికే బోధించే ఉద్యోగులను తొలగించడం వల్ల విద్యార్థుల చదువు పైన ఆటంకాలు ఏర్పడతాయి, ప్రస్తుతం కొనసాగుతున్న గెస్ట్, పార్ట్ టైం ఫ్యాకల్టీని కొనసాగించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

# అధిక వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### హైడ్రా నుంచి బడుగుల కాలనీలను మినహాయింపు చేయాలి

### కామ్రేడ్ ఇస్లావత్ దశరత్ నాయక్




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్) ప్రతినిధి**

ఆగష్టు 31, సెప్టెంబర్ 1,2 తేదీలలో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా పంటలు మునిగి పోవడం, చెరువు, కుంటలు ప్రాజెక్టు కాలువలు తెగి పోవడం, ఇండ్లు కూలి వేలాది మంది నిర్వాసితులు కావటం, డ్రైనేజీ వ్యవస్థ దెబ్బ తినటం, రోడ్లు తెగటం, విద్వంసం కావటంతో ప్రజా జీవనం మొత్తం అతలా కుతలం అయ్యిందని ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని వక్తలు డిమాండ్ చేశారు. గురువారం నాడు శేరిలింగంపల్లి యంసిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం హైదరాబాద్ ఓంకార్ భవన్‌లో కామ్రేడ్ ఇస్లావత్ దశరత్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం తొలుత ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుర్రై తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారికి, సమావేశం తొలుత 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి విచ్చేసిన యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడారు. దెబ్బ తిన్న ప్రతి ఎకరాకు రూపాయలు 30 వేలు తక్షణం నష్టం పరిహారం చెల్లించాలని, పంట కోల్పోయిన రైతులకు ఋణం మాఫి చేయాలని తిరిగి పంట వేసుకోవడం కోసం పంట ఋణం ఇవ్వాలని, ఏ లాంటి కొరవీలు పెట్టకుండా రెండు లక్షల ఋణాలు మాఫీ చేయాలి, సబ్సిడీ ద్వారా విత్తనాలు ఇవ్వాలని ఈ తీవ్రత ను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం సమన్వయంతో ప్రజలను ఆదుకోవాలని వర్షాలతో ప్రజలు ఇన్ని ఇబ్బందులు ఉంటే మరో వైపు సీజనల్ వ్యాధుల స్వైరవిహారం ఒక వైపు, అక్కడ అక్కడ నమోదు అవుతున్న సైన్ ఫ్లూ కేసులు నమోదు అవ్వటం జరుగుతున్నందున వెంటనే రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ నీ ప్రకటించి హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని పేద వారికి ఉచిత వైద్యం అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. చెరువు ు, నాళాలను ఆక్రమించి అడ్డగోలుగా నిర్మించిన కట్టడాలు, ఫామ్ హౌస్‌లు, రియల్ ఎస్టేట్‌లు భూ కబ్జాల నుంచి ప్రభుత్వ భూములు రక్షించె విధానంలో స్వాతంత్ర్య కాలం నుంచి పాలించిన పాలకుల కారణంగానే నేడు హైడ్రా లాంటి సంస్థలను ఏర్పాటు చేయాల్సి వచ్చింది అని ఈ హైడ్రా భూకబ్జా దారులపై మాత్రమే కేంద్రీకరణ చేయాలని బడుగు వర్గాల కాలనీల వైపు రావద్దని, అవసరం అయితే పేద ప్రజల కాలనీల రక్షణకు ప్రత్యేక చట్టం తెచ్చి హైడ్రా పేదలకు అండగా నిలువాలని యంసిపిఐ(యు) పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఈ హైడ్రా ఎట్టి పరిస్తితుల్లో భూకబ్జా దారులను వదలవద్దని రాష్ట్ర ప్రభుత్వం ను యంసిపిఐ (యు) డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశం లో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి ఎ. అనిల్ కుమార్. గ్రేటర్ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం సుకన్య, గాదె మల్లేశ్ పల్లె మురళి, ఇస్లావత్ దశరథ్ నాయక్, కర్ర దానయ్య, తాండ్ర కళావతి తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది

### - బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శివ సాయి హిల్స్ కాలనీ రామారావు ప్రిన్సిపాల్ మహేష్ ఆధ్వర్యంలో వైష్ణవి స్కూల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల కర్తవ్యమని సూచించారు. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులందరూ నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తూ అత్యుత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంలో పోటీ పడాలనీ కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయినాథ్ నేత, శ్రీనివాస్, జిల్లా మోర్చా ఓబీసీ ప్రచార కార్యదర్శి లక్కోజి మురళీకృష్ణ, లక్ష్మణ్, రాజు, పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, స్వాతి, శైలజ, సరిత, శ్రీలక్ష్మి, మాలతి, గీత, మయూరి, సరస్వతి, సాయి లక్ష్మీ, పద్మ, మంజుల, రమ్య, సునీత, వాణి, సంతోషి, ప్రియాంక, టాబేసమ్, శిరీష, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానాలు



**కొడంగల్ సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాధాకృష్ణన్ జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ, శ్రీగాయత్రి, శ్రీనేతాజీ విద్యాభవన్, శ్రీవిద్యా టెక్నోస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్,బొంరాస్ పేట్ మండలంలోని రేయిన్ బో, వివేకానంద, న్యూజనరేషన్, తదితర పాఠశాలలలో విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కొడంగల్ పట్టణం లోని ఎంపిడిఓ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

# మొదటి ఉపాధ్యాయులు పూలే

### - పివైఎల్ బాలాపూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి కొల్లూర్ భీమేష్



**మహేశ్వరం, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**

భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులు జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే కులమత తారతమ్యం లేకుండా అందరి జీవితాలలో అక్షర జ్యోతులు వెలిగించి బడుగు బలహీన వర్గాలకు ఎన్నో పాఠశాలలు నిర్మించి ఉన్నత స్థానాలకు తీసుకువెళ్లిన వారికి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నివాళి అర్పిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేయడం జరిగిందని( ప్రోగ్రెసివ్ యూత్ లీగ్) పివైఎల్ బాలాపూర్ ఏరియా ప్రధాన కార్యదర్శి కొల్లూర్ భీమేష్ తెలిపారు. గురువారం నాడు బాలాపూర్ చౌరస్తాలో వారు గురుపూజోత్సవం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో డాక్టర్లు చెడిపోతే రోగులు చనిపోతారని, ఇంజనీర్లు చెడిపోతే భవనాలు ధ్వంసం అవుతాయని బ్రిడ్జిలు ధ్వంసం అవుతాయని, అదే ఒక ఉపాధ్యాయుడు చెడిపోతే సమాజమే చెడిపోతుందని లాంటి సూచనలు అందజేసిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేలకు ఈ సందర్భంగా వారు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ బాలాపూర్ సహాయ కార్యదర్శి కొల్లూర్ శంకర్, కోశాధికారి గంధ మల్ల మహేష్, కే నరేందర్, మౌలానా పి ప్రశాంత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుడి కృషి ఉన్నతమైనది

### - ఎస్‌ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 నినాదం న్యూస్:**

దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుడి కృషి ఉన్నతమైనదని ఎస్‌ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్ అన్నారు. గురు వారం విద్యార్థుల జీవిత గమ్యాన్ని మార్చి వారిని సరైన మార్గంలో నడిపించే శక్తి ఒక ఉపాధ్యాయుడికి ఉంటుందన్నారు. అలాగే ఉపాధ్యాయుడు అనుకుంటే దేశ భవిష్యత్తును కూడా మార్చగలాడు అన్నారు. అలాంటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకోవడం శుభపరిణామం అని ఎస్‌ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివ ప్రకాష్ అన్నారు. టీచర్స్ డేను పురస్కరించుకొని గురువారం వికారాబాద్ పట్టణంలోని న్యూ నాగార్జున హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య సభ్యులు ఎస్‌ఏపీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పి.శివప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉపాధ్యాయుల విశిష్టతను, గురుశిష్యుల సంబంధాన్ని గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.శైలశ్రీ, డైరెక్టర్లు విజేందర్ రెడ్డి, బాబురావు, రవి కుమార్, లాలూ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## భావితరాలను తీర్చిదిద్దడం

# ఉపాధ్యాయులకే సాధ్యం



### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 05 (నినాదం న్యూస్ )**
విద్యార్థి వ్యవస్థ నుండి సన్మార్గంలో నడిపిస్తూ మంచి అలవాట్లు చేస్తూ భావితరాలను తీర్చిదిద్దడం ఉపాధ్యాయులకే సాధ్యమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని, దేశ భవిష్యత్తు తరగతి గదులలో ఉపాధ్యాయుల నేతృత్వంలో నిర్మించబడుతుందని, గురువుల మార్గనిర్దేశకత్వంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. పిల్లలకు విద్యార్థి వ్యవస్థలో గురువులు నేర్పిన పాఠాలు చాలా బలంగా ఉంటాయని, ప్రభుత్వ విద్యా వ్యవస్థలను నాణ్యతా ప్రమాణాలతో బలోపేతం చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా తయారు చేసి విద్యార్థులకు సకల సౌకర్యాల నడుమ మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని, విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత ఫలితాలు సాధించేలా వారితో మమేకమై ఫలితాలలో లక్ష్యసాధన దిశగా ప్రోత్సహించాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. ఈ రోజున అనేక మంది ఉన్నత స్థాయిలలో నిలువడంలో తరగతి గదులలో ఉపాధ్యాయులు నేర్పించిన పాఠాలే మూలమని, ఉపాధ్యాయులు, పిల్లలు రోజులో ఎక్కువ సమయంలో పాఠశాలలోనే గడుపుతారని అన్నారు. దేశంలోని ఎంతో మంది మేధావులకు ఉపాధ్యాయులే ఆదర్శమని, పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయుల ప్రభావం విద్యార్థులపై ఖచ్చితంగా ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలని, సామాజిక బాధ్యతతో వ్యవహరించి పిల్లలకు సమాజంలో అవసరాలు ఉన్న వ్యక్తులకు సహాయం అందించడం అలవాటు చేయాలని, మానవత్వ విలువలు తెలియజేయాలని తెలిపారు. అనంతరం క్రమశిక్షణ, సమయ పాలన, డ్రాప్ అవుట్ల తగ్గింపు, నైతికత, విద్యార్థుల సంఖ్య పెంపుదల, వినూత్న బోధనా పద్ధతులు అవలంభించడం లాంటి అంశాలలో ఉత్తమ సేవలు అందించిన 43 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్తాబవుతున్న గణేష్ మండపాలు

**వెల్గటూర్,సెప్టెంబర్05(నినాదం న్యూస్):**
రానున్న వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో మండపాల నిర్మాణం జోరుగా సాగుతోంది.గణనాథుడు కొలువు తీరిన రోజు నుండి నిమజ్జనం వరకు వేడుకలు అంగరంగ వైభవంగా జరిపేందుకు యువత,ఉత్సవ కమిటీ సభ్యులు సమాయత్తం అవుతున్నారు. మండపాల ఏర్పాటు పనులను శరవేగంగా కొనసాగుతున్నాయి. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా కూడా భక్తులు ఏ మాత్రం తగ్గడం లేదు.పలు మండపాల్లో ఇప్పటికే వినాయక విగ్రహాలు చేరుకుని,మండపం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి.ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నవ రాత్రులు జరుపుకోవాలని,మండపాల నిర్వాహకులు పోలీస్ వారు సూచించిన పోర్టల్‌లో వివరాలు నింపి అనుమతి పొంది సహకరించాలని ఆలయ,ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు.

## తుపాకి తూటాలకు బలైన అమరుడు జగనన్న

**- పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఏసోబు**
**- టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్)**
చత్తీస్ ఘడ్ రాష్ట్రం లో జరిగిన ఎన్కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు, ఏసోబు ఎలియాస్ జగన్ కు తన స్వగ్రామమైన హన్మకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం గత నాలుగు దశాబ్దాలుగా జన జీవనాన్ని వదిలి దగాపడ్డ అణగారిన పేద పేడిత ప్రజల కోసం పోరాడి తుపాకి తూటాలకు బలి అయినా జగనన్న అమరుడయ్యాడని తిప్పారపు సంపత్ ఉన్నారు.

## నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**- సిఐ రాంనర్సింహా రెడ్డి**



**వెల్గటూర్,సెప్టెంబర్05(నినాదం న్యూస్):**
రానున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ధర్మపురి సిఐ రాంనర్సింహా రెడ్డి మండల ప్రజలకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలోని గణేష్ మండప నిర్వాహకులతో సిఐ రామ్ నరసింహ రెడ్డి,ఎస్సై ఉమా సాగర్ తో కలిసి ఉత్సవాల నిర్వహణ,తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... మండపాల ఏర్పాటు విషయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,నిర్వాహకులకు సంబంధించిన వివరాలు నమోదు చేయాలన్నారు. ఎవరికి ఇబ్బందులు కలగకుండా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్ )**
మానకొండూర్ నియోజకవర్గం కెల్లేడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కనకం అనీల్ కుమార్ తండ్రి కనుకం కొమురయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, సాధవేణి రాజు, సంపత్ గౌడ్ ఇతర నాయకులు ఉన్నారు.

## విద్యా సదస్సును విజయవంతం చేయండి

**- విద్యారంగ పటిష్టత కోసం ఉద్యమిస్తాం - తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మన్ కత్తి వెంకటస్వామి**



**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్ )**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై ఉద్యమించేందుకు ఏర్పాటు చేయబడిన సంస్థే తెలంగాణ లెక్చరర్స్ ఫోరమని ఆ సంస్థ చైర్మన్ కత్తి వెంకటస్వామి అన్నారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యారంగ పటిష్టత ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గల సహకారం అవుతుంది అన్నారు. విద్యారంగా అభివృద్ధికి నిరంతరం ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నామన్నారు. ఈనెల 8వ తారీఖున వాగేశ్వరి డిగ్రీ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించ తలపెట్టిన విద్యాసవస్తున్న విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నాయకులు మాసం రత్నాకర్, గుర్రం ఆంజనేయులు, ముత్యం చారి, వంగపల్లి రాజేశ్వర్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలలో గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలి

**- సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్**

**కరీంనగర్, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్)**



గురుకులాల్లో పని చేసేటటువంటి గెస్ట్, పార్ట్ టైం ఉద్యోగులను కొనసాగించాలని సమాచార హక్కు రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ గురుకులాల సెక్రటరీలను, ప్రభుత్వాన్ని కోరారు. పాత వారిని తొలగించి కొత్తవారిని తీసుకోవడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఏండ్ల తరబడి అన్ని గురుకుల సొసైటీలలో పాతవారు బోధిస్తుంటే, మళ్లీ మళ్లీ కొత్త వారికి డెమోలు నిర్వహించి రిక్రూట్మెంట్ చేసుకునే వరకు కాలం వృధాగా విద్యార్థులు పాఠశాలలో ఎదురుచూపులే తప్ప ఇంకేం లేదని అవకాశం ఉన్నచోట పాతవారిని విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు. పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి గురుకులాల్లో ఇప్పటికే బోధించే ఉద్యోగులను తొలగించడం వల్ల విద్యార్థుల చదువు పైన ఆటంకాలు ఏర్పడతాయని, ప్రస్తుతం కొనసాగుతున్న గెస్ట్, పార్ట్ టైం ఫ్యాకల్టీని కొనసాగించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

## వరద బాధితులకు అండగా
# కిసాన్ పరివార్ సంస్థ అధినేత భూపాల్ నాయక్





- **నిత్యవసర సరుకుల పంపిణీ**
- **రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటాం**
- **వరద బాధితులకు అన్ని విధాలుగా ఆదుకుంటుంది కిసాన్ పరివార్ సంస్థ**
- **వరదలతో నష్టపోయిన కుటుంబాల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**
- **కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్**

డోర్నకల్ /మరిపెడ సెప్టెంబర్ 05(నినాదం న్యూస్): వరుణుడు ఉగ్రరూపం దాల్చడంతో ఏకధాటిగా పడిన వర్షానికి ఆకేరు వాగు పొంగి పొర్లడంతో వరద ఉధృతి కి లోతట్టు ప్రాంతాలు జలమయంలో చిక్కుకోవడంతో వరద బాధితులు నిరాసులైనారు.వరద బాధితుల పరిస్థితులను చూసి చలించిపోయిన కిసాన్ పరివార్ వ్యవస్థాపకుడు భూపాల్ నాయక్ కిసాన్ పరివార్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం సీతారాం నాయక్ తండ ను,సీరోల్ మండలంలోని దుబ్బా తండా,నెల్లికుదురు మండలంలోని రావిరాల వరద బాధితుల ఇళ్లను కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్,కిసాన్ పరివార్ సంస్థ టీం సభ్యులతో కలిసి పర్యటించి జరిగిన నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకొని కన్నీటి పర్యామవుతున్న వరద బాధితులను ఓదార్చి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

### కన్నీటిపర్యం అవుతున్న సీతారాం నాయక్ తండా వాసులు

ఆకేరు కోపానికి మరిపెడ మండలంలో పురుషోత్తమయ గూడెం బ్రిడ్జి ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరయం ఏర్పడిందని సీతారాం నాయక్ తండా వాసులకు తీరని




నష్టాన్ని మిగిలించిందని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులకు ధైర్యాన్ని కల్పించారు.ప్రభుత్వం వరద బాధితులను గుర్తించి వాళ్లను ఆర్థికంగా ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతుల పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించి రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. రైతులు అధైర్య పడవద్దని కిసాన్ పరివార్ సంస్థ నుండి కూడా సహాయ సహకారాలు అందే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

### బురద మయంగా మారిన దుబ్బ తండ

ఆకేరు పరివాహక లోతట్టు ప్రాంతమైన మహబూబాద్ జిల్లా సీరోల్ మండలంలోని దుబ్బ తండా పూర్తిగా తుడుచుకుపోయి బురద మయంగా మారిందని కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్ అన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ స్వయంగా తండాను పర్యవేక్షించి నిత్యవసర సరుకులను పంపిణీ చేశామని,దుబ్బ తండా వాసులకు రైతులకు కన్నీరే మిగిలిందని సీతారాం నాయక్ తండా కన్నా ఎక్కువగా నష్టం దుబ్బ తండా వాసులకు జరిగిందని ప్రభుత్వం మీ తండా పై ప్రత్యేక దృష్టి పెట్టి తండా వాసులను ఆదుకోవాలనన్నారు.వరి, మిర్చి పంట పూర్తిగా దంతం అయిందని వాటి నష్టాన్ని అంచిన వేసి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఇంటిలో నిల్వ ఉన్న వరి ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వచ్చాయి.మీడియా సమక్షంలోనే రైస్ మిల్లర్లకు ఫోన్ చేసి తడిచిన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని,ఆ డబ్బులను కూడా కిసాన్ పరివార్ సంస్థ అందజేస్తుందన్నారు.తండా వాసులు ఎవరు కూడా అధైర్యపడవద్దని అవసరమైనంత సాయం కిసాన్ పరివార్ సంస్థ చేస్తుందని,ప్రభుత్వం దృష్టి కూడా వరద బాధితుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా బాధ్యతలు తీసుకుంటామన్నారు.

### సురక్షిత ప్రాంతాలకు తరలించండి.

**- సీతారాం నాయక్ తండ,దుబ్బ తండా వాసులు**

లోతట్టు ప్రాంతంలో ఉండి ప్రాణ భయంతో బతుకుతున్నాము ఆకేరు తీవ్ర నష్టాన్ని మిగిలిచ్చిందని ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తండావాసులకు సురక్షితమైన ప్రదేశంలో ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించి ఇవ్వాలన్నారు.ప్రభుత్వాలు వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఆదుకోవాలని వేడుకున్నారు... వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నిత్యవసర సరుకులను అందజేసిన కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ సురేష్,హరిబాబు,ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్,ఇండిపెండెంట్ జర్నలిస్ట్ డి వై గిరి,మండల ఇన్చార్జులు ఎడెల్లి వెంకన్న,కారంపూడి వెంకటేశ్వర్లు,విష్ణు నాయక్,భీమా నాయక్,గణేష్,శంకర్ నాయక్, రామ్మూర్తి నాయక్,రవి ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి కాల్ టెక్స్ ఆధ్వర్యంలో స్థానిక సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 9మంది ఉపాధ్యాయులను గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు చిన్ననాటి నుండే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతు సమాజంలో మంచి వ్యక్తులుగా తయారు కావడానికి ఎంతో శ్రమించే ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ పేరాల రాజమల్లు,అధ్యక్షులు లయన్ సూరం లక్ష్మినారాయణ,సెక్రటరీ చెట్లపల్లి సాయికృష్ణ, సీనియర్ సభ్యులు ఈగ నర్సయ్య,ఉమ మహేశ్వర్,కుక్కల నర్సయ్య, రాజేంద్ర ప్రసాద్,పాఠశాల ప్రభందకారిని కార్యదర్శి కోడిప్యాక విద్యా సాగర్, ప్రధానాచార్యులు ఇంగు భాగ్యలక్ష్మి,రాంజీ గోండు విద్యార్థి నిలయం కమిటీ కార్యదర్శి కాసర్ల తిరుపతి,ఆచార్యులు, పోషకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ
# దినోత్సవ వేడుకలు...



**మంథని సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించికొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంథని డివిజన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలలో కళాశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు రకాల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కంటే ఉపాధ్యాయ వృత్తి గొప్పదని ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులను వాడవద్దు



**కోరుట్ల, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్)** పర్యావరణ పరిరక్షణకు బట్ట సంచులను వినియోగించాలని , నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులను వాడవద్దని కమిషనర్ తిరుపతి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్ అన్నారు.గురువారం కోరుట్లలోని పలు ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా షాపులు, హొటల్స్ ,బేకరీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్కవర్ల ను స్వాధీన పరుచుకొని రూ.5500 జరిమానా విధించినట్లు తెలిపారు.పరిశుభ్రతను తనిఖీ చేసి, బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు.తనిఖీ లో జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, ప్రసాద్ , రమేష్ ,రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం.



**జమ్మికుంట, సెప్టెంబర్ 5 (అనినాదం న్యూస్):** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024-25 సంవత్సరానికి తెలుగు, బాటని, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్ సబ్జెక్టులు బోధించుటకు అతిథి అధ్యాపకుల (గెస్ట్ ఫ్యాకల్టీ) నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీజీ లో సంబంధిత సబ్జెక్టులో ఓసి, బిసి అభ్యర్థులు 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. పీహెచ్ డి, నెట్, సెట్ అర్హతలు కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా విద్యా అర్హతలతో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కళాశాల కర్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

## అమ్మకానికి ఆది దేవుడి విగ్రహాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 4(నినాదం):** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం వినాయక చవితి సందర్భంగా ఆదిదేవుని వినాయకుడి నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యాప్తంగా వినాయక చవితి పండుగ సందర్భంగా ఆదిదేవుడు కొలువు తీరేందుకు మండపాలను ముస్తాబు చేస్తున్నారు. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ రూపాల్లో తయారుచేసిన వినాయక విగ్రహాలను అమ్మేందుకు సిద్ధంగా ఉంచారు. గ్రామాల్లో అందంగా ముస్తాబు చేసిన మండపాల్లో శనివారం వినాయక విగ్రహాలను ప్రతిష్టించనున్నారు.

## విద్యార్థులకు బెల్టు ల పంపిణీ



**చింతపల్లి, సెప్టెంబరు 5(నినాదం న్యూస్)**మండలంలోని యు పి ఎస్. కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి తన సొంత ఖర్చుతో 50 మంది విద్యార్థులకు బెల్టులు,ఐడి కార్డ్, టైలు గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి చైతన్య, వై, ప్రణీత, వి ఆశా రాణి, సిహెచ్ రాధా, విద్యార్థులు పాల్గొన్నారు..

## బండి సంజయ్ కుమార్ నేడు

కోదాడ (రూరల్), సెప్టెంబర్ 5(నినాదం న్యూస్) కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ నేడు పర్యటించనున్నారు. అల్పపీడనం కారణంగా కురిసిన భారీ వర్షానికి వరద పోటెత్తి గ్రామం నీటిమయం కావడంతో అనేకమంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలోనే వరద బాధిత కుటుంబాలను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి తో కలిసి పరామర్శించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేలంగి రాజు ,నియోజకవర్గ కన్వీనర్ కనగల నారాయణ తెలిపారు.

## గణపవరంలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుక



**కోదాడ, సెప్టెంబర్ 5(నినాదం న్యూస్):** కోదాడ దివంగత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధ కృష్ణన్ జయంతి వేడుకలను కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గురువారం వరవర రంగనాయక భాష నిలయం (గ్రంథాలయంలో) ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా చిన్ననాటి స్నేహితుడు సాదు రవికుమార్ కర్నూలు జిల్లా ఎస్పీగా పనిచేస్తున్నారు, స్కూల్ విద్యార్థిని ,విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, కంపాక్షులు గురుపూజోత్సవ సందర్భంగా బహుమతులు అందించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాబ్ శెట్టి చంద్రమౌళి ,పొట్ట విజయ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పొట్ట జగన్మోహన్రావు ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు ,సుమన్ రెడ్డి, కాసాని సత్యం ,కోదాడ పీఈటి నరసింహారావు, పాపి శెట్టి సత్యం, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన్నకోటయ్య, గణపవరం గుడి చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఎ సి డి మౌలానా, జనార్దన్ రెడ్డి, బత్తుల కోటయ్య, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుపాకి తూటాలకు బలైన అమరుడు జగనన్న

**పేద ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఏసోబు**

**టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 5( నినాదం న్యూస్):** చత్తీస్ ఘడ్ రాష్ట్రం లో జరిగిన ఎన్కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు, ఏసోబు ఎలియాస్ జగన్ కు తన స్వగ్రామమైన హన్మకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరమార్శించారు. ప్రజల కోసం గత నాలుగు దశాబ్దాలుగా జన జీవనాన్ని వదిలి దగాపడ్డ అణగారిన పేద పేడిత ప్రజల కోసం పోరాడి తుపాకి తూటాలకు బలి అయినా జగనన్న అమరుడయ్యాడని తిప్పారపు సంపత్ ఉన్నారు..

# మానని వరద గాయం..

- తక్షణ సహాయ చర్యల కోసం బాధితుల ఎదురుచూపులు
- పారిశుధ్య లోపంతో అంటువ్యాధులు ప్రబలే దుస్థితి
- నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో కోదాడ పట్టణంలో రహదారులు బురదమయం
- వరద బాధిత గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే
- పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఆదేశాలు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- ఒక్కరోజు మాత్రమే బ్లీచింగ్ చల్లి చేతులు దులుపుకున్న వైనం...



**కోదాడ, సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** : బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో అతలాకుతలమైన కోదాడ నియోజక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు... నియోజకవర్గంలోని ఆరు మండలాలలో కోదాడ పట్టణంలో ముంచెత్తిన వరదతో 13476 ఎకరాల పంటలకు నష్టం వాటిల్లగా అనంతగిరి కోదాడ మండలాల్లోని గొండ్రియాల చిమిర్యాల తొగరాయి కూచిపూడి తదితర గ్రామాలలో ని ఇండ్లలో నీరు చేరడంతో కొన్ని ఇండ్లు కూలిపోగా ఎక్కువ ప ప్రహరీ గోడలు పడిపోయి.. పాక్షికంగా నష్టం జరిగింది... రహదారులు ధ్వంసమయ్యాయి.. ఈ దుర్ఘటన జరిగి రెండు రోజులైనప్పటికీ ఇండ్లలోనీ వండుతో కంపు కొడుతూ అస్తవ్యస్తంగా తయారయ్యాయి..

దీంతోపాటు రహదారుల పై పేరు కున్న బురద తొలగించకపోవడంతో పారిశుధ్య లోపంతో అంటువ్యాధులు మరింత ప్రబలే పరిస్థితి నెలకొన్నది ... ఇక కోదాడ పట్టణంలో వర్ష ఉధృతికి నీరు చేరిన ఇళ్లలో బురద ఇప్పటికి అలానే ఉంది.. ఇక అక్కడి వీధులలో అడుగు లోతు బురద తొలగించాల్సి ఉంది.

### పారిశుద్ధ్య నివారణలో యంత్రాంగం విఫలం

భారీ వర్షాలతో నియోజకవర్గంలోని గ్రామాలు కోదాడ పట్టణం పారిశుధ్య లోపంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కనీసం పట్టించుకునే దిక్కు లేదని బాధితులు తమ గోడువెల్లపుచ్చుకుంటున్నారు.. గ్రామాలలో ప్రత్యేక అధికారులు కోదాడ పట్టణంలో మునిసిపల్ అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదని అంటు వ్యాధులు ప్రబలకుండా కనీసం బ్లీచింగ్ కూడా చల్లకపోవడం పట్ల బాధితులు అసహన%శీ% వ్యక్తం చేస్తున్నారు..



స్వయంగా అన్ని గ్రామాలలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యటించి పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి, బ్లీచింగ్ దోమల మందులు పిచికారి చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ కేవలం ఒక్కరోజు మాత్రమే బ్లీచింగ్ చెల్లి చేతులు దులుపుకున్నారు. దీంతో గ్రామాలలో దుర్వాసన వెదజల్లడంతో పాటు పాటు దోమలు విజృంభిస్తున్నాయి అని. అనంతగిరి మండలం గొండ్రియాల, కిష్టాపురం, చనుపల్లి ,కొత్తగూడెం ప్రజల ఆరోపిస్తున్నారు.

### తక్షణ సహాయం కోసం ఎదురుచూపులు..

వర్ష ఉధృతితో కొట్టుకుపోయి మృతి చెందిన ఇరువురి కుటుంబాల సభ్యులకు మాత్రమే ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించింది.. ఇండ్లు కోల్పోయిన.. పాక్షికంగా ఇల్లు ధ్వంసమైన, పాడి సంపద అయిన పశువులను కోల్పోయిన.. నిరాశ్రయులైన బాధితులకు కనీస ఆర్థిక సహాయం అందించని పరిస్థితి.. కూలి నాలి చేసుకొని జీవించే తమకు నాలుగు రోజులకు సరిపడ నిత్యవసర సరుకులు కూడా అందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...

### సహాయ సహకారాలకై క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు..?

వరద బాధిత గ్రామాలలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వరద బాధితులకు వస్తువుల రూపంలో సహాయం అందించాలని నేరుగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రజలను కోరడంతో పలువురు నాయకులు ప్రజల స్వచ్ఛందంగా వస్తువులను బట్టలను, బియ్యం క్యాంపు కార్యాలయానికి తీసుకొస్తున్నారు. వాటిని విభాగాలుగా చేసి సంబంధిత గ్రామాలకు పంపించినట్లు సమాచారం. ఈ సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సహాయం అందేలా చూస్తే కొంత బాధిత కుటుంబాలకు ఉపశమనం కలుగుతుంది.

### తక్షణ సహాయం అందించే ఆదుకోవాలి....

**ఎస్కే కాజా బి, మాత నగర్, కోదాడ పట్టణం**



భారీ వర్షానికి వరద ఇంటిలోకి వచ్చి గోడలు కూలిపోయాయి ... బియ్యం పప్పు ఉప్పు నీటిపాలయ్యాయి.. వరద మాకు కన్నీటిని మిగిల్చింది. ఇంటి మరమ్మత్తుల చేసుకునేందుకు నష్టపరిహారం అందించాలని అధికారులను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

# హత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని ఆదివాసి మహిళపై అత్యాచారయత్నానికి పాల్పడి,హత్యాయత్నం చేసిన ముగ్ధాం అనే నిందితుడిని కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వ పాలనలో మహిళలకు పట్టపగలే రక్షణ కరువైందని అన్నారు.ఓ మహిళపై భౌతిక దాడి చేయడం వలన హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఆమేపై విచక్షణా రహితంగా దాడి చేసి రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లుగా చిత్రీకరించేందుకు కుట్ర చేసిన నిందితుడికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోషణ్ అభియాన్ ద్వారా పోషణ లోపాన్ని అధిగమించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 05 (నినాదం న్యూస్ ):** జిల్లాలో పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా పోషణ లోపాన్ని అధిగమించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్లతో కలిసి ఈ నెల 30వ తేదీ వరకు చేయ తలపెట్టిన పోషణ్ మాహ్-2024 కార్యక్రమం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా పోషణ లోపాన్ని అధిగమించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. పోషణ్ మాహ్ కార్యకలాపాల నిర్వహణపై రూపొందించిన కార్యచరణ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శామ్-మామ్ లోపాలు గల పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి వచ్చే లాగా సకాలంలో పౌష్టికాహారం, అవసరమైన మందులను అందిస్తూ ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం వివరాలతో గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పిల్లలకు కథల పుస్తకాలు చదవడం ద్వారా వారికి చదువుపై ఆసక్తి పెంచాలని, చిత్రాలను చూపించి మాట్లాడటం నేర్పించాలని, పిల్లలతో చదివించడం, కథలు చెప్పించడం చేయాలని, ఫన్ లాంగ్వేజ్, ఫ్లాష్ కార్డుల ఆటలు ఆడించాలని తెలిపారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ల సమన్వయంతో గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలకు రక్తహీనత శిబిరాలు నిర్వహించి అవసరమైన పరీక్షలు నిర్వహించి తగు చికిత్స అందించేలా కృషి చేయాలని తెలిపారు. వంట చేసే ముందు, పిల్లలకు ఆహారం తినిపించే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తరువాత ఖచ్చితంగా చేతులు శుభ్రపర్చుకోవాలని, తినే, త్రాగే ఆహార పదార్థాలను ఎల్లప్పుడూ మూత పెట్టి ఉంచాలని, ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి, ముక్కుకి రుమాలును అడ్డం పెట్టుకోవాలని ప్రజలకు వివరించాలని తెలిపారు.
అనంతరం అందరిచే పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ.లు విజయలక్ష్మి, రేష్మ, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త రజిత, ఉమెన్ హబ్ టీం, సూపర్వైజర్లు, డి.పి.ఎ.లు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి....

## మందమర్రి ఎస్సై రాజశేఖర్



**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్)**
ఈనెల 7నుండి17వరకు జరగనున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ కోరారు.రామగుండం పోలీస్ ఎం శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్ ఉత్తర్వుల మేరకు,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,సిఐ శశిధర్ రెడ్డి ల ఆదేశాల మేరకు గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్సై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు గణపతి మండపాల ఏర్పాటు కోసం పోలీసులకు తప్పకుండా సమాచారం అందించాలని, సమాచారం కొరకు https://policeportal.tspolice.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ సమన్వయంతో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని,షార్ట్ సర్క్యూట్ జరగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగిం చాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లు మండ పంలో ఏర్పాటు చేసుకోవాలని, వృద్ధులకు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ఉండేవిధంగా తక్కువ శబ్ద కాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి10గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలని సూచించారు. మండపాల్లో, నిమజ్జనం రోజు ఎట్టి పరిస్థితుల్లోనూ డీజెలను ఏర్పాటు చేయరాదని,గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో మంచి నాణ్యత గల షెడ్లను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో ఉంచుకొని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను కూడా నియమించాలని తెలిపారు.అన్యమ తస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం పాటలు పాడడం చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడకూడదని సూచించారు. పోలీస్ పాయింట్ పుస్తకం
ఏర్పాటు చేసుకోవాలని, మండపాల్లో ఏదైనా అనుమానా స్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కల్పించినట్లయితే తక్షణమే 100 కు లేదా స్థానిక పోలీసులకు సమా చారం అందించాలని తెలిపారు.
సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్,వదం తులను నమ్మకూడదని,గణేష్ మండపాల వద్ద ఎప్పుడైనా అనుకోకుండా అగ్నిప్రమాదం సంభవించినట్లైతే ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో ఒక డ్రమ్ములో నీళ్లు రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని,గణేష్ మండపంలో 24గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం,పేకాట ఆడడం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండా లని సూచించారు.
ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు,విద్యుత్ శాఖ ఎఈ,మందమర్రి ఎఎస్ఐ మజీద్,హిందు ఉత్సవ కమిటీ సభ్యులు,వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు,గణేష్ మండపాల నిర్వాహకులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభినవ సేవాసమితి ఆధ్వర్యంలో హరిత గణపతుల పంపిణీ...

**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దాతలు,సభ్యుల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి సంవత్సరం మాదిరిగానే శుక్రవారం ఉచితంగా మట్టి గణపతులు, మొక్కలు పంపిణీ చేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు అభినవ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం ఉదయం10గంటలకు ఐబి సెంటర్ లోని శ్రీమాతా పూజా స్టోర్ వద్ద గణపతి ప్రతిమలను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమంలో ఎన్ని పనులున్నా భక్తులు వీలు కల్పించుకొని తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విశిష్ట కార్యక్రమాన్ని గత 19సంవత్సరాలుగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



## నాణ్యతలేని వాటర్ ప్లాంట్లపై

# చర్యలు తీసుకోవాలి...



**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఐఎస్ఐ ముద్రలేని వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు ఎంసిపిఐ (యు) నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) పార్టీ బెల్లంపల్లిశపట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,పసులేటి వెంకటేష్ లు మాట్లాడుతు పట్టణంలో వాటర్ ప్లాంట్ లో ఐఎస్ఐ ముద్రలు లేక ఇష్టానుసారంగా ధనార్జనే ధ్యేయంగా వాటర్ ప్లాంట్ యజమానులు ఇష్టానుసారంగా కెమికల్స్ ఎక్కువ తక్కువ వాడుతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.పట్టణంలో మినరల్ వాటర్ పేరిట జరుగుతున్న దోపిడిని,ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ఐఎస్ఐ ముద్ర లేని వాటర్ ప్లాంట్ లను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వినతిప త్రం అందజేసిన వారిలో నాయకులు ఆరేపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం...




**బెల్లంపల్లి సెప్టెంబర్ 5 (నినాదం న్యూస్):** సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ ను ఘనంగా సన్మానించారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు కంకటి అంజయ్య మాట్లాడుతు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని,ఆయన విద్యావేత్తగా,సమాజవేత్తగా,ఉప రాష్ట్రపతిగా సమాజానికి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు.ఉపాధ్యాయులు దేశ జాతి నిర్మాతలని వారు ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారని అని అన్నారు.అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని అన్నారు.ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతు లయన్స్ క్లబ్ సింగరేణి సన్మానంతో తమపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు.అదేవిధంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో 1979నుండి 1990సంవత్సరాలలో పనిచేసిన పూర్వపు ఉపాధ్యాయురాలు సువర్చల ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చక్రపాణి,ఎంజిఎఫ్ పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.